www.sphoortipatrika.com APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :12 | పేజీలు : 04 వెల రూ. 2/- | బుధవారం 11-03-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 12 | PAGES : 04 PRICE : 2 | WEDNESDAY, 11 MARCH 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

### 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్

# మెటీరియల్ హబ్'గా ఏపీ

## గ్రేహౌండ్స్‌ను ఇంకోచోట వాడుకోవాలి

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం
- ఏపీ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ఏర్పాటుకు సన్నాహాలు
- రాబోయే పదేళ్లలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు, 40 వేల ఉద్యోగాలే టార్గెట్
- శ్రీకాకుళం, అనకాపల్లి, మచిలీపట్నంలో 3 ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదన
- రాష్ట్రంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్‌పై ప్రత్యేక దృష్టి



ఆంధ్రప్రదేశ్‌ను 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు రాష్ట్ర తీరప్రాంతంలో లభించే విలువైన బీచ్ సాండ్ వంటి ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. తద్వారా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపునివ్వాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో గనుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆంధ్రప్రదేశ్ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక అంశాలపై అధికారులతో మిగతా 2లో

### వినోద, పర్యాటక రంగాల

# గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

ముంబయిలో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్(ఐఏఏపీఐ) ఎక్స్ పోలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి దుర్గేష్
ముంబయి వేదికగా అమ్యూజ్‌మెంట్ పార్క్ ఇన్వెస్టర్లకు ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సాదర ఆహ్వానం
ఏపీ ప్రభుత్వం అందిస్తున్న అద్భుత అవకాశాలను పరిశీలించాలని, అమ్యూజ్ మెంట్, థీమ్, వాటర్ పార్క్ లు, అడ్వెంచర్ జోన్ల ఏర్పాటుకు తమతో భాగస్వాములు కావాలని పిలుపు
ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి...



ముంబయి/అమరావతి: పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వ విధానాలు, మౌలిక సదుపాయాలు, సంస్కరణలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మహారాష్ట్రలోని ముంబయిలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో మిగతా 2లో

### 'కూటమి నేతల తీరు

## ఆకతాయితనంగా ఉంది'



- కల్తీ పాల ఘటన బాధితుల గురించి కూటమి నేతలు పట్టించుకునే స్థితిలో లేరని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు.
- కూటమి నేతలకు నాటకాలు వేయడానికి టైం ఉంది.. కానీ కల్తీ పాల బాధితుల గురించి పట్టించుకునే టైం లేదా అని ప్రశ్నించారు.
- మార్చి 10వ తేదీ రాజమహేంద్రవరం ఆసుపత్రిలో కల్తీ పాల బాధితులను పరామర్శించారు మాజీ ఎంపీ మార్గాని భరత్.

రాజమహేంద్రవరం : కల్తీ పాల ఘటన బాధితుల గురించి కూటమి నేతలు మిగతా 2లో

### సిమెంట్ ధర పెంచి ప్రజలపై

# రూ.165 కోట్ల భారం మోపారు

## ఏఐ, ఆటోమేషన్‌పై పట్టు పెంచుకోవాలి

- భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగించాడు
- జగన్ చేసిన అప్పులకు ఏటా రూ.71,800 కోట్లు చెల్లించాల్సి వస్తోందని వెల్లడి
- వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే నిదర్శనమని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజం



గత ఐదేళ్ల జగన్ పాలనంతా సొంత కంపెనీలకు లబ్ధి చేకూర్చడం కోసమే సాగిందని, ముఖ్యంగా భారతి సిమెంట్ వ్యాపారాన్ని విస్తరించడమే మిగతా 2లో

### బంగారం చోరీతో పరకామణి

# భద్రతలో బయటపడ్డ నిర్లక్ష్యం

## కూటమి పాలనలో శ్రీవారి ఆస్తులకు కరువైన రక్షణ

- స్వామి వారి బంగారం చోరీ నిందితుడికి స్టేషన్ బెయిలా?
- పరకామణి చోరీ వెనుక ఉన్న ఆ 'పెద్దలు' ఎవరు?
- సూటిగా ప్రశ్నించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి
- పరకామణిలో భారీ దొంగతనం
- ప్రభుత్వానిది గప్ చుప్ దర్యాప్తు
- స్వామి వారి కానుకల పరిరక్షణలో వైఫల్యం



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువున్న తిరుమల పవిత్రతను, భద్రతను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని వైయస్సార్సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మిగతా 2లో

### ప్రభుత్వానికి తలవంచని

## ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ




- లోక్‌సభలో సోదరుడిని గట్టిగా సమర్థించిన ప్రియాంక గాంధీ
- నెహ్రూను విమర్శించే బీజేపీ నేతలే ఇప్పుడు ఆయన్ను ఉటంకిస్తున్నారని చురక
- స్పీకర్ ఓం బిర్లా తొలగింపు తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు

లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తన సోదరుడు, ప్రతిపక్ష నేత మిగతా 2లో

# ఇరాన్‌తో యుద్ధంలో మేమే గెలుస్తున్నాం

- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో 51 ఇరాన్ నౌకలను ధ్వంసం చేశామని వెల్లడి
- ఇరాన్ క్షిపణి సామర్థ్యం 10 శాతానికి పడిపోయిందన్న ట్రంప్
- 5000 లక్ష్యాలను ఛేదించామని స్పష్టీకరణ
- కొన్ని రోజుల్లోనే ఈ సైనిక చర్య ముగియవచ్చని ట్రంప్ సూచన



ఇరాన్‌తో జరుగుతున్న సైనిక చర్యలో అమెరికా, ఇజ్రాయెల్ నిర్ణయాత్మక విజయం సాధిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మిగతా 2లో

# ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

పశ్చిమాసియాలో గరిష్ట స్థాయికి చేరిన ఉద్రిక్తతలు
ఇరాన్‌కు వ్యూహాత్మక మద్దతును ప్రకటించిన పుతిన్



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన వేళ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు తన మద్దతును ప్రకటించారు. ఇజ్రాయెల్, అమెరికాలతో మిగతా 2లో

# అవి ప్రభుత్వ హత్యలే



- రాజమండ్రి కల్తీ పాల ఘటనలో 11 మంది మృతి
- ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని షర్మిల తీవ్ర ఆరోపణ
- 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండానే వ్యాపారం జరిగిందని విమర్శ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధితులను పరామర్శించని జగన్‌పై కూడా విమర్శలు

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి 11 మంది మరణించడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఈ మరణాలను ప్రభుత్వ హత్యలుగా మిగతా 2లో

### జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ

# రాష్ట్రస్థాయి వేడుకల రద్దు

## పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సూచనలు


- ఈ నెల 14న పిఠాపురంలో జరగాల్సిన వేడుకల రద్దు
- ఎండల తీవ్రత, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కీలక నిర్ణయం
- జిల్లా, నగర, మండల కేంద్రాల్లో స్థానికంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలన్న పవన్
- జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ప్రణాళికలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ప్రణాళికలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ నెల 14న పిఠాపురంలో భారీ ఎత్తున వేడుకలను నిర్వహించాలని జనసేన తొలుత నిర్ణయించింది. అయితే, ఆ వేడుకలను రద్దు చేస్తున్నట్లు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ముఖ్యంగా రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత, వాతావరణ పరిస్థితులపై అందిన నివేదికలను దృష్టిలో ఉంచుకుని జనసైనికుల మిగతా 2లో

### అధికారులు స్టేట్ హీట్ వేవ్

## యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్లాలి



- మండుటెండలు, వడగాల్పులపై హోంమంత్రి అనిత సమీక్ష
- రాష్ట్రంలో భానుడి భగభగలు మొదలవుతున్న వేళ ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలకు ఉపక్రమించింది.
- ఎండ తీవ్రత, వడగాల్పుల సంసిద్ధతపై విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు.

రాష్ట్రంలో భానుడి భగభగలు మొదలవుతున్న వేళ ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలకు ఉపక్రమించింది. మిగతా 2లో

## ఈ చమురు ధరల పెరుగుదల స్వల్పకాలికమే: ట్రంప్

స్వల్పకాలికమేనని, ప్రపంచ భద్రత, శాంతి కోసం మనం చెల్లించే “చిన్న మూల్యం” మాత్రమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ట్రుత్ సోషల్’ లో ఒక పోస్ట్ చేశారు. ‘ఇరాన్ అణు ముప్పు పూర్తిగా తొలగిపోయిన వెంటనే చమురు ధరలు వేగంగా పడిపోతాయి. అమెరికా, అలాగే ప్రపంచ భద్రత, శాంతి కోసం ఈ మాత్రం స్వల్పకాలిక ధరల పెరుగుదలను భరించడం చాలా చిన్న విషయం’ అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, గత కొన్ని రోజులుగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించినప్పటి నుంచి చమురు ధరలు భారీగా పెరిగాయి. మార్చి 1983 తర్వాత ఒకే వారంలో ఈ స్థాయిలో ధరలు పెరగడం ఇదే తొలిసారి అని అంతర్జాతీయ మీడియా స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం కారణంగా చమురు ఉత్పత్తి, రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో ఆదివారం నాటికి చమురు ధరలు ఏకంగా బ్యారెల్‌కు 100 డాలర్ల మార్క్‌ను దాటాయి. గత మూడున్నరేళ్ల కాలంలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే ప్రథమం. ఇంధన ధరల పెరుగుదలపై అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ స్పందిస్తూ.. గ్యాస్ స్టేషన్ల వద్ద అమెరికన్లకు ఈ ధరల భారం మరికొన్ని ‘వారాల పాటు’ తప్పకపోవచ్చని అంగీకరించారు. అయితే, ఈ ఇబ్బంది నెలల తరబడి ఉండబోదని, కొద్ది వారాల్లోనే పరిస్థితులు చక్కబడతాయని ప్రజలకు భరోసా ఇచ్చారు.

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

సాగుతున్న ఘర్షణల్లో మిత్రదేశమైన ఇరాన్‌కు మాస్కో అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన ముజ్తబా ఖమేనీకి పుతిన్ అభినందనలు తెలుపుతూ, ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా నడిపించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో ఎదురవుతున్న సాయుధ దురాక్రమణను తిప్పికొట్టడంలో ఇరాన్‌కు ముజ్తబా నాయకత్వం అవసరమని పుతిన్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఖమేనీ సహా ఇతర అగ్రనేతల మృతిపై ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఆంక్షలు, యుద్ధ మేఘాల మధ్య రష్యా-ఇరాన్‌ల మధ్య బలపడుతున్న ఈ వ్యూహాత్మక బంధం పశ్చిమాసియా రాజకీయ సమీకరణాలను వేగంగా మారుస్తోంది. రష్యా ఇస్తున్న ఈ బహిరంగ హామీ ఇరాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో భారీ నైతిక బలాన్ని చేకూర్చనుంది.

## ‘కూటమి నేతల తీరు ఆకతాయితనంగా ఉంది’

పట్టించుకునే స్థితిలో లేరని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. కూటమి నేతలకు నాటకాలు వేయడానికి టైం ఉంది.. కానీ కల్తీ పాల బాధితుల గురించి పట్టించుకునే టైం లేదా అని ప్రశ్నించారు. మంగళవాం, మార్చి 10వ తేదీ రాజమహేంద్రవరం ఆసుపత్రిలో కల్తీ పాల బాధితులను పరామర్శించారు మాజీ ఎంపీ మార్గాని భరత్. రాజమండ్రిలో కూటమి నేతల తీరు ఆకతాయితనంగా ఉంది. నాటకాలు వేయడానికి టైం ఉంది కానీ... చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మంత్రి సత్య కుమార్‌లకు కల్తీ పాల బాధితుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదా?, దీన్నో యాక్సిడెంట్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. బాధితుల శాంపిళ్ళు నేషనల్ ఫోరెన్సిక్ లేబరేటరీకి ఎందుకు పంపలేదు. ఈ వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించాలి. అప్పుడే నిజానిజాలు వెల్లడవుతాయి. పోలీసులు అన్ని రకాలుగా దర్యాప్తు జరపాలి. 160 లీటర్ల పాలు తీసుకొస్తే 20 కుటుంబాలు మాత్రమే ఎందుకు ఎఫెక్ట్ అయ్యాయి. పాలలో యూరియా కలిసిందా... ఫార్మాలిన్ కలిసిందా... గిట్టని వాళ్లు ఏమైనా పురుగుల మందు కలిపారా... అన్న విషయాలు ఇప్పటివరకు స్పష్టం కాలేదు. బాధితు కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ మిల్క్ ప్రొక్యూర్ మెంట్ యాక్ట్ తీసుకొచ్చారు. ఆ చట్టాన్ని ఎందుకు ఇంప్లిమెంట్ చేయడం లేదు. చిన్నారులు సైతం మృతువుతో పోరాడుతున్నారు. మీ కుటుంబంలోనే ఇటువంటి ఘటనలు జరిగితే ఇలాగే ప్రవర్తిస్తారా?, పురుగుల మందు తీసుకుని ఎలా తీవ్ర అనారోగ్యం ఎదుర్కొంటారో అటువంటి పరిస్థితులు ఇక్కడ కనిపిస్తున్నాయి. ల్యాబ్ నుంచి రిపోర్టు రావడానికి వారాలు ఎందుకు పడుతుంది. ప్రభుత్వం హైడ్రామా ఆడుతోంది. ఈ ఘటన జరిగిన తర్వాత హెరిటేజ్ అడ్వర్టైజ్మెంట్లు విపరీతంగా పెంచింది. ఈ ఘటనను కూడా వ్యాపారం కోసం వాడుకుంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ కల్తీయే. బాధిత కుటుంబాలకు 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలి’ అని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వానికి తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ: లోక్‌సభలో ప్రియాంక గాంధీ

లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని గట్టిగా సమర్థించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి తలవంచకుండా నిలబడిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆమె కొనియాడారు. మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన చర్చలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. సభకు అధ్యక్షత వహిస్తున్న ప్యానెల్ స్పీకర్ కృష్ణ ప్రసాద్ తెన్నేటి అనుమతితో ప్రియాంక మాట్లాడారు. ఈ సందర్భంగా అధికార పక్షంపై ఆమె చురకలు అంటించారు. “ప్రతిరోజూ నెహ్రూజీని విమర్శించే వారే, ఈ రోజు ఆయనను ఉటంకించడం చూసి నాకు నవ్వొచ్చింది. ఒక్కసారిగా వారికి నెహ్రూజీపై గౌరవం పుట్టుకొచ్చింది. ప్రజాస్వామ్యాన్ని అత్యంత బలోపేతం చేసింది నెహ్రూజీనే అని ఇప్పుడు చెబుతున్నారు” అని ప్రియాంక వ్యాఖ్యానించగా, ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతు తెలిపారు. అనంతరం రాహుల్ గాంధీని సమర్థిస్తూ, “గత 12 ఏళ్లుగా ఈ ప్రభుత్వం ముందు తలవంచని వ్యక్తి ఈ దేశంలో ఒక్కరే ఉన్నారు. ఆయనే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. ఎందుకంటే లోక్‌సభ నాయకుడు నిజం మాట్లాడటానికి వెనుకాడరు. కానీ, వారు (ప్రభుత్వం) నిజాన్ని జీర్ణించుకోలేరు” అని ప్రియాంక అన్నారు. అంతకుముందు, స్పీకర్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు స్పందించారు. రాజ్యాంగం ప్రకారం చట్టాలు, నిబంధనలకు అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. “ఏ వ్యక్తి అయినా తనను తాను అన్నింటికీ అతీతుడిగా భావించినప్పుడు, అతడిని నిలదీయడం చాలా ముఖ్యం” అని రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు.

## అవి ప్రభుత్వ హత్యలే

అభివర్ణించిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం, ఆహార భద్రతా వైఫల్యమే ఈ ఘోరానికి కారణమని ఆరోపించారు. నేడు రాజమండ్రిలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఇది ప్రమాదం కాదని, అధికారుల ఉదాసీనత వల్లే జరిగిందని అన్నారు. వరలక్ష్మి అనే పాల వ్యాపారి దాదాపు 11 ఏళ్లుగా ఎలాంటి లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు. అధికారులకు తెలియకుండా ఇన్నేళ్లుగా అక్రమ వ్యాపారం ఎలా సాధ్యమైందని ఆమె ప్రశ్నించారు. ఇథిలీన్ గ్లైకాల్ కలిపిన పాలు తాగడం వల్లే పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, కొందరు వెంటిలేటర్‌పై ప్రాణాలతో పోరాడుతున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలు, నెయ్యి, మద్యం, తాగునీరు సహా అన్ని నిత్యావసరాలు కల్తీమయం అవుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాజమండ్రి వంటి నగరానికి ఒక్కరే ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండటం, ఆయన కూడా స్థానికంగా అందుబాటులో లేకపోవడం సిబ్బంది కొరతకు నిదర్శనమన్నారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నైతిక, పరిపాలనా బాధ్యత వహించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ విభాగంలో వెంటనే భారీగా నియామకాలు చేపట్టి, కఠిన తనిఖీలు నిర్వహించాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన రూ. 10 లక్షల పరిహారాన్ని రూ. 25 లక్షలకు పెంచాలని కోరారు. బాధితులను మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇప్పటివరకు పరామర్శించకపోవడం సరికాదని అన్నారు. సామాన్య ప్రజల పట్ల ఆయన వైఖరి ఏంటో దీని ద్వారా తెలుస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఆహార భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయకపోతే ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు.

## అధికారులు స్టేట్ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్లాలి

ఎండ తీవ్రత, వడగాల్పుల సంసిద్ధతపై విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026 తో అధికారులు ముందుకు వెళ్లాలని ఆదేశించారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. వడదెబ్బ కారణంగా ఒక్క మరణం కూడా సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. వడదెబ్బ బాధితుల కోసం ఆసుపత్రుల్లో ప్రత్యేక బెడ్లు, అవసరమైన మందులు, అంబులెన్సులను సిద్ధం చేయాలని తెలిపారు. మార్కెట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి జనసమ్మర్ధం గల ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవిలో గృహ అవసరాలకు, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా నిరంతర విద్యుత్ అందించాలని సూచించారు. వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండే వృద్ధులు, చిన్నపిల్లలు, ఎండలో పని చేసే కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. మూగజీవాలకు తాగునీరు, నీడ కల్పించేలా పశు సంవర్ధక శాఖ తగిన సూచనలు జారీ చేయాలని తెలిపారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి, హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ఎండ తీవ్రత, వడగాల్పుల సంసిద్ధతపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సమీక్ష. కలెక్టర్లు, లైన్ డిపార్టమెంట్స్, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో ఏపిఎస్డీఎంఏ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష. హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ 2026 ఆవిష్కరించిన హోంమంత్రి అనిత. అధికారులు స్టేట్ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్లాలి. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపిన ఎండీ ప్రఖర్ జైన్. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం : హోంమంత్రి అనితఅధికారులంతా నిరంతరం అప్రమత్తంగా పని చేయాలి. వడదెబ్బ కారణంగా ప్రాణనష్టం లేకుండా చూడాలి. పశువుల రక్షణపై సూచనలు జారీ చేయాలి. వైద్యశాఖ వడదెబ్బ బారిన పడే వారి చికిత్స కోసం బెడ్స్, మెడిసిన్, అంబులెన్సులు సిద్ధం చేయాలి. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి. కలెక్టర్లు ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలి. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రాంతాల్లో పని చేసే కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలి.

# ‘ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్’గా ఏపీ

సుదీర్ఘంగా చర్చించారు. ఈ మిషన్ ద్వారా రాబోయే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, 40,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం వనరులను వెలికితీయడమే కాకుండా, వాటికి విలువ జోడించడం (వాల్యూ ఎడిషన్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలోని వనరులపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని అధికారులు సీఎంకు వివరించారు. వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ఖనిజాలు ఉన్నట్లు తెలిపారు. ఈ బీచ్ సాండ్ మినరల్స్ నుంచి వచ్చే ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఫార్మా రంగాలతో పాటు ఏరోస్పేస్, రక్షణ, శస్త్రచికిత్స పరికరాలు, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల విడిభాగాల తయారీ వంటి అత్యంత కీలకమైన పరిశ్రమలకు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకునేందుకు రాష్ట్రంలో మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. శ్రీకాకుళంలో టైటానియం పార్క్ (ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం), అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్ (ఏడాదికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం), మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్‌లను ఏర్పాటు చేయాలని తమ ప్రతిపాదనలను సీఎం ముందుంచారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, గనులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం ప్రారంభమయింది. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, సీఎస్ సాయిప్రసాద్, పట్టణ అభివృద్ధి, సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రభుత్వంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీఓఎంల జారీ నిర్ణయాలపై చర్చిస్తున్నారు. అదేవిధంగా సచివాలయం, హెడ్ఆర్వోడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించనున్నారు. ఈపీపీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేసే విషయంపై సీఎం చంద్రబాబు సమీక్షించనున్నారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై చర్చించనున్నారు. సమావేశాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే ప్రతిపాదించింది. దీని అమలుపై అధికారులతో సీఎం సమీక్షలో చర్చించనున్నారు. కొత్త కొత్త మార్గాల్లో నేరాలు జరుగుతున్నాయని, ఇవి పోలీసులకు సవాళ్లుగా మారుతున్నాయని అన్నారు. భౌతికంగా కనిపించని నేరాలను కనిపెట్టడం సవాళ్లతో కూడుకున్నదని అన్నారు. కొత్త సవాళ్లు ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్ గ్రేడ్ కావాలని అన్నారు. సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్లేనని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు బాగుండాలని అన్నారు. శాంతిభద్రతలు బాగున్న రాష్ట్రాలకే పెట్టుబడులు బాగా వస్తున్నాయని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ వాటా 2.5 శాతం కాగా, జీడీపీలో మాత్రం 5 శాతం అందిస్తోందని అన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి చేరాలనేది తమ ఆశయమని అన్నారు. ‘ఈ రెండేళ్లలో 90 శాతం అధికారులకు పోస్టింగులు ఎలా వస్తున్నాయో టీవీల్లో చూసి ఉంటారు. అధికారులను ఏ, బీ, సీ కేటగిరీలుగా మార్చుకొని పెట్టుకున్నా. దానికి అనుగుణంగానే వారికి పోస్టింగ్స్ ఇస్తున్నా’ అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో తాను రైట్ కావచ్చని, రాంగ్ కావచ్చని అంటూనే.. మీరంతా డేటా పెట్టుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. టార్గెట్ పెట్టుకోకుండా ఏ పరీక్ష రాసినా.. ఉత్తమ ఫలితాలు సాధించలేరన్నా రు. తెలంగాణ పోలీసు అకాడమీలో సోమవారం జరిగిన ‘తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026’లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. కింది స్థాయి ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకోవాలని, వారితో ఉన్నతాధికారులు కనెక్ట్ కావాలని, అప్పుడే సమస్యలను పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసింగ్‌లో మానవీయ కోణం పెరగాలని, మనతో పనిచేసే సిబ్బంది గౌరవాన్ని, అవసరాలను గుర్తించి సహాయం చేస్తే మనకోసం వాళ్లు వంద శాతం పని చేస్తారని చెప్పారు. ఇప్పటికీ తాను సర్పంచుల తో మాట్లాడుతూ నిర్ణయాల్లో మార్పులు చేసుకుంటున్నానని, వింటే చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. మన్‌కీబాత్‌లో ఆయన (మోదీ) చెప్పేది ఒక సైడే వినాల్సి ఉంటుందని, మనం చెప్పే ది ఉండదన్నారు. పోలీసుశాఖకు బడ్జెట్ కేటాయింపులు పెంచేందుకు ప్రయత్నిస్తానన్నారు. ప్రతి డిసెంబరులో ఈ రిట్రీట్ చేయాలని సూచించారు. ‘ప్రస్తుతం సైబర్ క్రైం.. డ్రగ్స్.. డార్క్ వెబ్‌సైట్.. ఇలా నేర స్వరూపమే మారిపోయింది. ఎక్కడెక్కడో కూర్చుని మొబైల్ ద్వారా సైబర్ నేరాలు చేసేస్తున్నారు. డ్రగ్స్ సరఫరా చేసేస్తున్నారు. ఈ కొత్త సమస్యలను పరిష్కరించేలా పోలీసులు అప్‌గ్రేడ్ కావా లి’ అని చెప్పారు. డిజిటల్ ఎవిడెన్స్‌కు ప్రాధాన్యం పెరిగిందని, సాంకేతిక నైపుణ్యమున్న అధికారులు లేరన్నారు. ‘ఎక్కడ ఏ సమస్య వచ్చినా మొట్టమొదట బద్‌నామ్ అయ్యేది పోలీస్ వ్యవస్థ. ఏ ఆపతి వచ్చినా సాయం కోసం ప్రజలు చర్చిసది పోలీస్ వైపే. ఆయా సమస్యల పరిష్కారానికి ఎస్ఐబీ, గ్రేహౌండ్స్, ఏసీబీ, సీఐడీ వంటి వ్యవస్థలు ఏర్పాటు చేశారు. కానీ, ఇప్పుడు ప్రపంచంలో వచ్చిన మార్పులకు ఈ వ్యవస్థలు సరిపోవడం లేదు’ అని చెప్పా రు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఒక డాటా సెంటర్ ఏర్పాటు చేయాలని, దానికో ఉన్నతాధికారిని పెట్టాలని, ఏ పోలీసు స్టేషన్లో నేరం జరిగినా.. విచారణలో సేకరిస్తున్న సమాచారాన్ని ఇక్కడ నిక్షిప్తం చేయాలని, అప్పుడు భవిష్యత్తు దర్యాప్తులో దాన్ని సాంకేతికత సాయంతో వాడుకోవచ్చని సూచించారు. పోలీసు శాఖలో కృత్రిమ మేధ వినియోగం పెరగాలన్నారు. ట్రాఫిక్ ప్రధాన సమస్యని, ఫిజికల్ పోలీసింగ్ పెరగాలని నిర్దేశించారు. ప్రజల ప్రవర్తన మారకుండా ఎన్ని చట్టాలు చేసినా మార్పు రాదన్నారు. రాబోయే 25 ఏళ్లకు యాక్షన్‌ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ రాష్ట్రస్థాయి వేడుకల రద్దు

క్షేమం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తొలుత పిఠాపురం వేదికగా రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలని భావించినప్పటికీ, ప్రతికూల వాతావరణం దృష్ట్యా వ్యూహం మార్చారు. రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభకు బదులుగా, ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా, నగర, మండల కేంద్రాల్లో ఎక్కడికక్కడ స్థానికంగానే ఘనంగా నిర్వహించాలని పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. మార్చి 14 అనేది జనసైనికులకు, వీర మహిళలకు ఒక పండగలాంటి రోజని, ఆ ఉత్సాహం తగ్గకుండా స్థానిక స్థాయిలోనే కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. పిఠాపురంలో భారీ సభ రద్దు కావడంతో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన కార్యాలయాలు పండుగ వాతావరణానికి సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గాల వారీగా పార్టీ జెండా ఆవిష్కరణలు, సేవా కార్యక్రమాలతో ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ పార్టీల్లో ఒకటైన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సూచనలు చేశారు. మార్చి 14వ తేదీకి జనసేన పార్టీ ఆవిర్భావమై 12 వసంతాలు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై పవన్ కల్యాణ్ ఆంక్షలు విధించారు. ఎండల తీవ్రత దృష్ట్యా రాష్ట్ర స్థాయి వేడుకలను రద్దు చేశారు. ఉమ్మడి జిల్లా కేంద్రాలు, నగరాలు, మండలాలు, పంచాయతీల్లో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఎక్కడికక్కడే వేడుకలు జరుపుకునేలా చూడాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచించారు. ఈ మేరకు జనసేన పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తొలుత పిఠాపురంలో రాష్ట్రస్థాయి వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయని రిపోర్టులు చెప్పడంతో.. వేడుకల నిర్వహణను మార్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహించుకోవాలని పవన్ సూచించారు. స్థానికంగానే వేడుకల్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా పార్టీ జెండాను జన సైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమి సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేస్తారని తెలిపారు. సైద్ధాంతిక బలంతో రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి జనసేన పార్టీ ఏ విధంగా ముందుకు సాగుతుంతో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలని పవన్ పేర్కొన్నారు. భారత ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు జరిగిన అవమానంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. రాష్ట్రపతి పదవిని అవమానించేలా బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించడం బాధ కలిగించిందని ఎక్స్ వేదికలో చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఘటన విచారకరమని అన్నారు. చర్చల సమయంలో పాటించాల్సిన విధానాలపై కూడా వివరణ ఇవ్వనున్నారు. ప్రజా సమస్యలను సమర్థంగా సభలో ప్రస్తావించేందుకు అవసరమైన వ్యూహాలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. వర్క్‌షాప్‌ను కేటీఆర్ ప్రారంభించనుండగా, ముగింపు సమావేశంలో హరీశ్ రావు కీలక సూచనలు చేయనున్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో పెట్టుకుని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలుస్తోంది. కాగా, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి 30 వరకు జరగనున్నాయి. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపై శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి చేయలేదని ఆయన గుర్తు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ భవనంలో సిరిసిల్ల, వేములవాడ మునిసిపాలిటీల్లో ఇటీవల గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులతో ‘రాహుల్ బంధు’ అనే కొత్త పథకం మొదలుపెట్టాడన్నారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు రాహుల్ గాంధీకి ఇచ్చే రాహుల్ బంధు పథకాన్ని రేవంత్ పక్కాగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పథకం ద్వారా రేవంత్ తన సీఎం సీటును కాపాడుకుంటున్నారని, సామంతరాజులా రాహుల్ కుటుంబానికి కప్పం కడుతున్నారని వ్యాఖ్యానించారు. రాహుల్‌కు చెల్లించాల్సిన కప్పం కోసం హైదరాబాద్ నుంచి ఖమ్మం దాకా పేదల ఇళ్లను కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు అబద్ధాలు చెప్పి రేవంత్‌రెడ్డి సీఎం సీట్లో కూర్చున్నడు. ఆ కుర్చీలో ఐదేండ్లు ఉండాలంటే సామంతరాజు లెక్క ఢిల్లీకి కప్పం కడుతూ ఉండాలె.

# సిమెంట్ ధర పెంచి ప్రజలపై రూ.165 కోట్ల భారం మోపారు

లక్ష్యంగా పనిచేశారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో విమర్శించారు. సిమెంట్ ధరను కృత్రిమంగా పెంచి ప్రజాధనాన్ని తన కంపెనీకి మళ్లించారని, అదే సమయంలో తన మీడియా సంస్థ అయిన సాక్షికి వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చుకున్నారని ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ తన అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని పార్థసారథి ధ్వజమెత్తారు. “రాష్ట్రానికి ఆదాయం తెచ్చే మార్గాలను గాలికొదిలేసిన జగన్, తన కంపెనీల ఆదాయానికి మాత్రం ఎలాంటి లోటు రాకుండా చూసుకున్నారు. భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చేందుకు సిమెంట్ బస్తాపై రూ.3 పెంచి, ప్రజలపై ఏకంగా రూ.165 కోట్ల భారం మోపారు. ఈ నిర్ణయంతో భారతి సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగింది. మరోవైపు, సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో రూ.400 కోట్లకు పైగా కట్టబెట్టారు. ప్రత్యేక జీవోలు జారీ చేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో బలవంతంగా సాక్షి పత్రికను కొనిపించారు. దీన్నిబట్టి ఆయన పాలన ఎవరి కోసం సాగిందో స్పష్టమవుతోంది” అని పార్థసారథి విమర్శించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆయన సృష్టించిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం మొత్తం రూ.9.70 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏటా రూ.71,800 కోట్లు అసలు, వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. “ఇప్పుడు అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని, కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.87 వేల కోట్లు అప్పు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ కాగ్ నివేదిక ప్రకారం ఆ ఏడాదిలో మొత్తం అప్పు రూ.81 వేల కోట్లు. అందులో తొలి మూడు నెలలు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వమే రూ.27,025 కోట్లు అప్పు చేసింది. ఆ తర్వాత తొమ్మిది నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.53 వేల కోట్లు మాత్రమే అప్పు చేసింది. జగన్ చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించలేదు, కానీ మేం మూలధన వ్యయం కింద రూ.16 వేల కోట్లు ఖర్చుచేసి భవిష్యత్ తరాలకు ఆస్తులను అందిస్తున్నాం” అని పార్థసారథి వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలులో రాజీ పడటం లేదని మంత్రి తెలిపారు. “జగన్ హయాంలో ఐదేళ్లలో అమ్మ ఒడికి రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తే, మా ప్రభుత్వం ఐదేళ్లలో రూ.35 వేల కోట్లు ఖర్చు చేయనుంది. సామాజిక పింఛన్లకు జగన్ రూ.58,500 కోట్లు ఖర్చు చేస్తే, మేం కేవలం 20 నెలల్లోనే రూ.58,654 కోట్లు చెల్లించాం. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రంలో మళ్లీ విశ్వసనీయత పెరిగింది. జగన్ పాలనలో వెళ్లిపోయిన కంపెనీలు తిరిగి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి. ఇప్పటికే 20 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చి, 20 నెలల్లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. తద్వారా 6.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం.

# బంగారం చోరీతో పరకామణి భద్రతలో బయటపడ్డ నిర్లక్ష్యం

తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం నెల్లూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తిరుమల పరకామణిలో జరిగిన బంగారం, వెండి ఆభరణాల చోరీ ఉదంతంపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తిరుమలలో అపచారాలు పెరిగిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2024 సెప్టెంబరు నుంచే పరకామణిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్య దొంగతనాలు చేస్తున్నా ప్రభుత్వం గుర్తించ లేకపోవడం భద్రతా వైఫల్యమేనని తేల్చి చెప్పారు. 2025 జనవరి 11న విజిలెన్స్ అధికారులు అతడ్ని పట్టుకున్నా ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి, నిందితుడికి వెంటనే బెయిల్ మంజూరు కావడంలో ప్రభుత్వ ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. గతంలో వైయస్ జగన్ హయాంలో చోరీకి గురైన ఆస్తులను తిరిగి టీటీడీకి రాయించగలిగితే. నేడు కూటమి ప్రభుత్వం దొంగలకు కొమ్ముకాస్తుందని” ఆక్షేపించారు. తిరుమల ప్రతిష్టను మసకబారుస్తున్న పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడిపై కాకాణి నిప్పులు చెరిగారు. ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయడంతో పాటు, పరకామణి చోరీ వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీసుకురావాలంటే... ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...2024 జూన్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే... అదే ఏడాది సెప్టెంబరు నుంచి పరకామణిలో అవుట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న పెంచలయ్య అనే వ్యక్తి దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. 2024 సెప్టెంబరు నుంచి దొంగతనాలు చేస్తుంటే 2025 జనవరి 11న విజిలెన్స్ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా అతడ్ని పట్టుకున్న అధికారులు... జరిగిన దొంగతనం ఎవరికీ తెలియకూడదు అన్నట్టు గప్ చుప్ గా దర్యాప్తు నిర్వహించి.. వెంటనే నిందితుడికి బెయిల్ మంజూరు చేశారు. ఈ వ్యవహారమంతా చూస్తుంటే ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు స్పష్టమవుతోంది. వైయస్.జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఇదే విధంగా దొంగతనం జరిగితే దానికి సంబంధించి లోక్ అదాలత్ ద్వారా రూ.15 కోట్ల ఆస్తులను టీటీడీకి రాయించాం. కనీ ఇవాళ పరకామణిలో జరిగిన చోరీ అత్యంత ఆందోళన కలిగిస్తోంది. కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీస్తోంది. స్వామి వారి మొక్కు తీర్చుకునే క్రమంలో వివిధ రూపాల్లో స్వామి వారికి భక్తులు కానుకలు సమర్పిస్తారు. కానీ భక్తుల మనోభావాలకు భిన్నంగా పరకామణిలో దొంగతనం జరుగుతుంటే... ప్రభుత్వం పట్టీపట్టనట్టు వ్యవహరించడం అత్యంత దుర్మార్గం. శ్రీవారికి భక్తులిచ్చే ప్రతి కానుక పవిత్రమైనదిగా భావించాలి.

# వినోద, పర్యాటక రంగాల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆధునిక పర్యాటక రంగంలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు కీలకమైన స్తంభాలుగా ఎదిగిన నేపథ్యంలో కుటుంబాలు వినూత్న అనుభూతుల కోసం, యువత సాహస క్రీడల కోసం , సామాన్య పర్యాటకులు కొత్తదనం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొంటూ అమ్యూజ్‌మెంట్ రంగంలోని జాతీయ, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రసంగించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, వేలాది ఉద్యోగాలను సృష్టించడం తద్వారా సమాజ జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంలో ఇన్వెస్టర్లకు అందిస్తున్న రాయితీలను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. మంత్రి దుర్గేష్ స్పీచ్ పై ఇన్వెస్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ముందుగా ఎక్స్‌పోను ప్రారంభించిన మంత్రి దుర్గేష్ స్టాళ్లను పరిశీలించి ఏపీ పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. పలు స్టాళ్ల వద్దకు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన వినోద సాధనాలను పరిశీలించారు. కార్యక్రమం అనంతరం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ అంకూర్ మహేశ్వరితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా: సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యమైన ప్రకృతి దృశ్యాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగానికి ‘పారిశ్రామిక హోదా’ కల్పించిందని, నూతన పర్యాటక పాలసీ 2024-29 ద్వారా ఇన్వెస్టర్లకు 25 శాతం వరకు ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, పారిశ్రామిక ధరలకే విద్యుత్ సరఫరా, ఎలక్ట్రిసిటీ డ్యూటీ రీయింబర్స్‌మెంట్, 100 శాతం నెట్ ఎస్జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, ఉపాధి కల్పన ఆధారిత సబ్సిడీలు తదితర భారీ రాయితీలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక భూ కేటాయింపు విధానం: హోటళ్లు, థీమ్ పార్కులు, రిసార్టుల కోసం భూ కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ ‘టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2025’ను దేశంలోనే మొదటిసారిగా ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మంత్రి దుర్గేష్ వివరించారు. రూ. 50 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే ప్రాజెక్టులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా నేరుగా భూ కేటాయింపులు జరుగుతాయని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047:సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దార్శనికతతో ‘స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047’ని రూపొందించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. దీని ద్వారా ఏపీని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. గత ఏడాది కాలంలోనే 102 ఒప్పందాల ద్వారా రూ. 18,448 కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని ఆయన వెల్లడించారు. అదనంగా, స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా రూ. 9,446 కోట్ల పెట్టుబడితో 7,348 క్లాసిఫైడ్ హోటల్ గదుల నిర్మాణానికి ఆమోదం తెలిపామన్నారు. పర్యాటక రాయితీలను పొందడంలో పారదర్శకత, వేగం, ఎటువంటి ఇబ్బందులు లేని ప్రక్రియను నిర్ధారించడానికి పర్యాటక విధానానికి సంబంధించిన ‘ఆపరేషనల్ గైడ్‌లైన్స్’ విడుదల చేసినట్లు వివరించారు.

# బాల్య వివాహాలకు చెక్ పెట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు

- దేవనకొండలో అధికారుల సమీక్ష సమావేశం
- ఆశా, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో చర్యలు
- చదువు మానేసిన బాలికల వివరాల సేకరణకు ఆదేశాలు




దేవనకొండ, మార్చి 10 (స్ఫూర్తి పత్రిక): బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. చిన్న వయస్సులోనే ఆడ పిల్లలకు వివాహాలు జరిపించడం వల్ల టీనేజ్ గర్భధారణలు వంటి అనేక సామాజిక సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.మంగళవారం దేవనకొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టేందుకు ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో టీనేజ్ వయస్సు పిల్లల పరిస్థితిని గమనిస్తూ ఎక్కడైనా బాల్య వివాహ ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం అందితే వెంటనే స్పందించి అడ్డుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. గ్రామ స్థాయిలో అప్రమత్తంగా ఉండి బాల్య వివాహాలను నివారించడంలో సంబంధిత శాఖలు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.చదువు మధ్యలో మానేసిన బాలికల వివరాలను సేకరించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై కలిగే ప్రతికూల ప్రభావాల గురించి గ్రామస్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.బాలికల విద్యను ప్రోత్సహించడం ద్వారా బాల్య వివాహాలను అరికట్టవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. సమాజం మొత్తం కలిసి పనిచేస్తేనే బాల్య వివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శి

# సావిత్రిబాయి పూలేకు నివాళులు

- హోళగుందలో ఘనంగా వర్ధంతి నిర్వహణ
- అణగారిన వర్గాల విద్య కోసం పోరాడిన సంఘ సంస్కర్త
- సమాజంలో మహిళా విద్యకు వెలుగులు నింపిన మహనీయురాలు
- నాయకులు, యువత నివాళులర్పణ




హోళగుంద, మార్చి 10 (స్ఫూర్తి పత్రిక): మహిళలకు అక్షరాస్యతను అందించి సమాజంలో విద్యా వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతిని హోళగుంద మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాలాజీ పెట్రోలియం బంక్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు విద్య అందేలా ఆమె చేసిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు.ఆనాటి సామాజిక పరిస్థితుల్లో మహిళలకు విద్య అందించడానికి ప్రయత్నించినప్పుడు అనేక అవమానాలు, అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా అణగారిన వర్గాల పిల్లలకు విద్య అందించేందుకు కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. ఆమె చేసిన సేవలు నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, విద్యా హక్కుల కోసం సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలను గుర్తుంచుకుని మహిళా విద్యను మరింత ప్రోత్సహించాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో చిన్నహ్యాట శేషగిరి, హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయుడు, రంగన్న, జర్నలిస్ట్ చలపతి, నాగరాజు, జేరుబండి నాగరాజు, దళిత యువ నాయకులు హనుమంతు, మృత్యుంజయ, మల్లి, మూర్తి, మార్లమడికి భాస్కర్, ఎర్రిస్వామి, గోవిందు రాజు, కృష్ణ, చిదానంద, సురేష్, వరాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోగిలతోటలో సుంకలమ్మ, మారమ్మ దేవి

# ఆలయాల ఘన ప్రారంభోత్సవం






- హాజరైన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం
- గ్రామస్తుల ఘన స్వాగతం
- ప్రత్యేక పూజలతో కార్యక్రమం నిర్వహణ

హోళగుంద, మార్చి 10 (స్ఫూర్తి పత్రిక): హోళగుంద మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో గ్రామదేవతలు సుంకలమ్మ దేవి, మారెమ్మ దేవి ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నిర్మించిన ఈ ఆలయాల ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు గుమ్మనూరు శ్రీనివాసులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ తనయుడు నాగప్ప నాయుడు మరియు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి పూలవర్షంతో ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సుంకలమ్మ దేవి, మారెమ్మ దేవి ఆలయాలను ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో దేవాలయాల నిర్మాణం పూర్తవడం ఎంతో ఆనందకర విషయమని తెలిపారు. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామంలో శాంతి, ఐక్యత నెలకొని ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుకున్నారు.కార్యక్రమానికి ముందు హోళగుంద మండల కేంద్రంలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోగిలతోట గ్రామానికి చేరుకొని ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోగిలతోటలో సుంకులమ్మ , మారెమ్మ దేవి

# ఆలయాల ఘన ప్రారంభోత్సవం





- హాజరైన ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి
- భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు

హోళగుంద, మార్చి 10 (స్ఫూర్తి పత్రిక): హోళగుంద మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో సుంకులమ్మ దేవి, మారెమ్మ దేవి ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతల ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఊరు దేవర కార్యక్రమాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, యువ నాయకులు వైకుంఠం శ్రీరామ్, వైకుంఠం సాయి దినేష్, మండల ప్రధాన కార్యదర్శి గోవిందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే ఊరు దేవర కార్యక్రమాలు గ్రామీణ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయని పేర్కొన్నారు.గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం మరియు పండుగల నిర్వహణ గ్రామ ప్రజల ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రంగ మరియు గ్రామస్తులు ముఖ్య అతిథులకు బాణాసంచా కాల్చి, పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పబ్లిక్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

- రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వీరేంద్రనాథ్ పాటిల్ సూచనలు.
- 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సూచనలు.
- పరీక్షల ఒత్తిడిని అధిగమించే విధానాలపై మార్గదర్శనం.






దేవనకొండ, మార్చి 10 (స్ఫూర్తి పత్రిక): దేవనకొండ మండల కేంద్రంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో ఈ కార్యక్రమంలో వివరించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్‌మాస్టర్ జి. వీరేంద్రనాథ్ పాటిల్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పరీక్షలకు ముందు పాఠ్యాంశాలను పునర్విమర్శ చేసుకోవడం, ప్రశ్నాపత్రాలను జాగ్రత్తగా చదవడం, సమయాన్ని సరైన విధంగా పంచుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ భయం, ఒత్తిడికి లోనవకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. సరైన ప్రణాళికతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు.పరీక్షల ఒత్తిడిని జయించేందుకు విద్యార్థులు తగిన విశ్రాంతి తీసుకోవడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరియు పాఠ్యాంశాలను పద్ధతిగా చదవడం అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశాలాక్షి, ఉపాధ్యాయులు రవి కుమార్, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యుద్ధం ఇస్తున్న అతిచక్కని అవకాశం!

చరిత్రను గుర్తుంచుకోవటం కష్టం. మరిచిపోవటం సులభం. మంచిపనులు చేసినవాళ్లే దాన్ని గుర్తుచేస్తూ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా ఉంటారు. తప్పని కచ్చితంగా తెలిసి దారుణాలకూ దురాగతాలకూ దౌర్జన్యాలకూ పాల్పడినవారు చరిత్రను తేలికగా మర్చిపోతారు. ప్రజలు దాన్ని మర్చిపోయేలానూ చేస్తారు. వ్యక్తులకైనా దేశాలకైనా ఇదే వర్తిస్తుంది. ఇరాన్‌పై బాంబులు కురిపిస్తూ, రోజుకో విధంగా యుద్ధ కారణాలను వినిపిస్తోన్న అమెరికాకు అసలు ఉన్న చరిత్రే తక్కువ. అందులోనూ మరుపు చాలా ఎక్కువ. ఎలాంటి యుద్ధ ప్రకటన లేకుండా, ఐక్యరాజ్యసమితిలో సమస్యను చర్చించకుండా, వేలాది ప్రాణాల ఉసురుపోసుకుంటూ, ఉన్మత్తతతో ఊగిపోతూన్న అమెరికా అధ్యక్షుడు.. తన చర్యల వల్ల చరిత్రలో ఒక గొప్ప అవకాశం వచ్చిందనీ దాన్ని ఇరాన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. అసలు ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం రావటానికీ, ఆ తర్వాత అది తన పదఘట్టనల కింద ప్రజాస్వామ్యాన్ని నలిపివేయడంలోనూ అమెరికా పాత్రే కీలకం. ఆ చేదు చరిత్ర ట్రంప్‌లాంటి అమెరికా పాలకులకు ఇప్పుడు గుర్తుకు రావటంలేదు. గుర్తుచేసిన వాళ్లను జాతివ్యతిరేకులుగా ముద్రలు వేస్తున్నారు.పశ్చిమాసియా దేశాలను వాటి మానాన వాటిని వదలివేస్తే అవన్నీ నిజమైన ప్రజాస్వామ్యం దిశగా కొన్ని అడుగులైనా తప్పనిసరిగా వేసేవి. కానీ చమురు సంపదలపై గుత్తాధిపత్యాన్ని నెలకొల్పుకొనే లక్ష్యంతో ప్రజాబలంతో అక్కడ ప్రభుత్వాలు ఏర్పడకుండా ముందుగా బ్రిటన్, ఆ తర్వాత అమెరికా శక్తివంచన లేకుండా పనిచేశాయి. అందుకే అమెరికా ప్రాపకంలోని పశ్చిమాసియాలో ప్రజాస్వామిక ప్రభుత్వాలూ లేవు. బహుళపార్టీలు కలిగిన రాజకీయ వ్యవస్థలూ లేవు. లౌకికవాదం ఉన్నచోట భిన్నాభిప్రాయాలకు తావు ఉంటుంది. అవి ఉన్నచోట ప్రజాస్వామ్య రాజకీయాలు ఉంటాయి. పశ్చిమాసియాలో అలాంటివి బలపడకుండా ఉండటానికి మతశక్తులకూ రాజరికాలకూ అమెరికా వెన్నుదన్నుగా నిలిచింది. ప్రజాస్వామ్యశక్తులు ఏదోవిధంగా బలపడిన చోట వాటిని నిర్వీర్యంచేసే దాకా నిద్రపోలేదు. బహుళపక్ష రాజకీయాలు ఉంటే ఆర్థిక విధానాల మంచిచెడులపై విశ్లేషణలు వస్తాయి. విదేశీ కంపెనీలు తరలించే సొమ్ముల లెక్కలు తేలుతాయి. ఈ బెడద లేకుండా ఉండాలంటే అక్కడి దేశాలను నయానో భయానో ప్రజాస్వామ్యానికి దూరంగా ఉంచాలి. 20వ శతాబ్దంలోనూ రాజరికాలనూ, నియంతృత్వాలనూ చలాయించాలని చూసే స్థానిక పాలకులకూ ఆ ధోరణి నచ్చింది.చమురు సంపదపై ఆధిపత్యం కోసం ఇరాన్‌లో ప్రజాస్వామ్యాన్ని బలిపెట్టటానికి అమెరికా ఏమాత్రం వెనుకాడలేదు. రాజరికపు అధికారాలకు కత్తెర వేయాలనే డిమాండుతో ఇరాన్ ప్రజలు 1906లోనే ఉద్యమించారు. టెహరాన్ వీధులను ఆందోళనలతో హోరెత్తించారు. ప్రజల ఒత్తిడితో ఆనాటి రాజు షా మొజాఫర్ అద్--దిన్‌కు నేషనల్ అసెంబ్లీని (పార్లమెంట్) ఏర్పాటుచేయక తప్పలేదు. కొత్త రాజ్యాంగమూ రూపొందింది. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందూ ఆ తర్వాతా ఏర్పడిన అల్లకల్లోల పరిస్థితుల్లో 1921లో రెజాఖాన్ పహ్లవీ అధికారాన్ని చేపట్టి రాజుగా (షా) ప్రకటించుకున్నాడు. అప్పటికి 20 ఏళ్ల ముందే బ్రిటన్‌కు చెందిన వ్యాపారవేత్తకు ఇరాన్‌లో చమురు అన్వేషణపై గుత్తాధిపత్యాన్ని కట్టబెట్టారు. భారీగా ఉన్న చమురు నిల్వలను వెలికితీసి అమ్మటానికి ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ ఏర్పడింది. పేరులో ఇరానీ ఉన్నా లాభాల్లో ఇరాన్ ప్రభుత్వానికి దక్కేది చాలా తక్కువ. అందుకే చమురు సంపదపై గుత్తాధిపత్యంతో విపరీత లాభాలను ఆర్జిస్తున్న ఆంగ్లో--ఇరానీ కంపెనీని జాతీయం చేయాలని ప్రజలందరూ కోరుకున్నారు. ఆ ప్రజాకాంక్షకు ప్రతీకగా నిలిచిన వారిలో నేషనల్ ఫ్రంట్‌కు నాయకుడైన ముహమ్మద్ మొసాద్దేగ్ ప్రముఖుడు. ప్రపంచబ్యాంకు అంటేనే అమెరికాకు అనుకూలం. అట్లాంటి ఆ బ్యాంకు ఇచ్చిన లెక్కలే చమురు దోపిడీని బట్టబయలు చేశాయి. 1914--1951 మధ్య 3.64 బిలియన్ డాలర్ల లాభాన్ని ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ పొందింది. ఇరాన్ ప్రభుత్వానికి వచ్చింది 50 మిలియన్ డాలర్లు మాత్రమే. వనరులున్న దేశానికి కంటే మూడురెట్లు (1.5 బిలియన్ డాలర్లు) బ్రిటన్‌కు పన్నుల రూపంలో దక్కింది. చమురుపై గుత్తాధిపత్యాన్ని తొలగించటం ఆనాటి రాజకీయాలకు కేంద్ర బిందువైంది. మొసాద్దేగ్‌ను ప్రధానిని చేయాలని పార్లమెంట్ రెజాషాపై ఒత్తిడి తెచ్చింది. గత్యంతరంలేక దానికి ఆమోదం తెలిపారు. చమురును జాతీయం చేయాలని పార్లమెంట్ ఏకగ్రీవంగా తీర్మానించింది. దీంతో బ్రిటన్, అమెరికాలు ఉలిక్కిపడ్డాయి. ఇరాన్ చమురు బయటకు వెళ్లకుండా బ్రిటన్ ఆంక్షలు విధించింది. జాతీయం చేసినందుకు నష్టపరిహారం ఇస్తామన్నా ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ అంగీకరించలేదు. చమురుకు తోడు ఇతర ఆర్థిక ఆంక్షలనూ బ్రిటన్ విధించింది. ఆంక్షలు ఇరాన్‌ను కుంగదీయటం మొదలుపెట్టాయి. వేలాదిమంది ఉద్యోగాలను కోల్పోయారు. విసిగిపోయిన మొసాద్దేగ్ ఒక దశలో రాజీనామా చేసినా ప్రజలు ఆందోళనలు చేసి మళ్లీ అధికారాన్ని కట్టబెట్టారు. చమురు రంగం జాతీయం చేయటానికే మొసాద్దేగ్ పరిమితం కాలేదు. చాలా సంస్కరణలనూ తీసుకువచ్చారు. వెట్టిచాకిరీని నిర్మూలించారు. భూస్వాములపై 20 శాతం పన్నులువేశారు. నిరుద్యోగ భృతిని ఏర్పాటుచేశారు. గ్రామాల్లో సౌకర్యాలను మెరుగుపరచారు. రాజకీయ స్వేచ్ఛను కల్పించారు. మహిళా హక్కులకు రక్షణ ఇచ్చారు.ప్రజాస్వామ్యం ఇరాన్‌లో అట్లా బలపడుతున్న తరుణంలో ఆపరేషన్ అజాక్స్ పేరుతో మొసాద్దేగ్ ప్రభుత్వాన్ని కూల్చటానికి అమెరికా, బ్రిటన్‌లు పావులు కదిపాయి. పార్లమెంటు అధికారాల్ని కుదించి షాకు అడ్డులేకుండా చేయటానికి అలజడులు లేవదీశాయి. ప్రజాప్రతినిధులకు లంచాలు ఇచ్చారు. అమెరికా, ఇరాన్ ప్రసార సాధనాల్లో మొసాద్దేగ్‌కు వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కమ్యూనిస్టు పార్టీతో మొసాద్దేగ్‌కు సంబంధాలు ఉన్నాయంటూ ఆరోపణలను ఎక్కుపెట్టారు. మతపెద్దలకు సీఐఏ ఏజెంట్లు మారుపేర్లతో ఫోన్లుచేసి భయపెట్టారు. బాంబులు పెట్టి ఒక మతపెద్ద నివాసాన్ని పేల్చివేశారు. డబ్బులిచ్చి వీధి రౌడీలతో విధ్వంసం సృష్టించారు. వందల్లో ప్రజలు చనిపోయారు. దేశంలో చెలరేగిన అల్లకల్లోలం అంతా మొసాద్దేగ్ వల్లేనని నమ్మించేలా భయానక వాతావరణాన్ని సృష్టించారు. చివరిగా మిలటరీలో తమ అనుకూలశక్తుల్ని ఊసిగొల్పి ప్రధానమంత్రిని జైల్లో పెట్టించారు. ఇరాన్‌లో అట్లా ప్రజాస్వామ్యం గొంతునులిమేశారు. అప్పట్లో ఇరాన్‌లో సీఐఏ ఏజంటుగా పనిచేసిన డాన్ విల్బర్ అవన్నీ కళ్లకుకట్టినట్లుగా తన నివేదికల్లో రాశారు. ఆపరేషన్ అజాక్స్ తర్వాత 1979 వరకూ అమెరికా అండతో షా పూర్తి నియంతృత్వాన్ని ఏర్పరచారు. చమురుపై కొత్త ఒప్పందం కుదిరింది. అంగ్లో--ఇరానీ కంపెనీ పేరు బ్రిటిష్ పెట్రోలియంగా మారింది. 40 శాతం షేర్లు బ్రిటిష్ కంపెనీకి దక్కితే మరో 40 శాతం షేర్లను అయిదు అమెరికన్ కంపెనీలు పంచుకున్నాయి. మిగతా 20 శాతం షేర్లు ఫ్రెంచ్, డచ్ కంపెనీలకు వెళ్లాయి. 25 ఏళ్ల షా పాలనలో వైట్ రెవల్యూషన్ పేరుతో చేపట్టిన చర్యలు అసమానతలను విపరీతంగా పెంచాయి. విపక్ష నాయకులను జైళ్లలో కుక్కారు. అమెరికా నుంచి ఆయుధాలను లెక్కలేనట్లుగా కొన్నారు. 1972--76 మధ్య 10 బిలియన్లను ఆయుధాలకోసం ఖర్చుపెట్టారు. వ్యవసాయంలో యాంత్రీకరణతో రైతులకు ఉపాధి పోవటంతో నగరాలకు వలస వచ్చారు. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల సరుకుల దిగుబడులతో స్థానిక ఉత్పత్తులూ వ్యాపారాలూ దెబ్బతిన్నాయి. మతసంస్థల భూములను స్వాధీనం చేసుకోవాలని చూడటంతో అలజడి మొదలైంది. ఇవన్నీ కలిసి ఇస్లామిక్ విప్లవానికి దారితీశాయి. నిజానికి ఇస్లామిక్ విప్లవం గొడుగుకింద ప్రజాస్వామ్య, లౌకికశక్తులన్నీ ఏకమై ఉద్యమాన్ని నడిపాయి. అయతొల్లా ఖొమేనీ చేతిలోకి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొద్దికాలం ప్రజాస్వామ్య పార్టీల ప్రతినిధులకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం ఉండేది. ఆ తర్వాత మొదలైన ఇరాక్--ఇరాన్ యుద్ధంతో అంతా మారిపోయింది. అమెరికా అండతో ఎనిమిదేళ్లు సాగిన ఆ యుద్ధంనాటి పరిస్థితులను ఉపయోగించుకుని లౌకిక ప్రజాస్వామ్య పార్టీలనూ, నేతలనూ.. కార్యకర్తలనూ బలహీనపర్చటమూ, హతమార్చటమూ విపరీతంగా జరిగింది. దీంతో అయతొల్లా ఖొమేనీ ఆధిపత్యానికి అడ్డులేకుండా పోయింది.వరుసగా జరిగిన ఈ పరిణామాలన్నిటినీ గుర్తుచేసుకుంటే ఈనాటి ఇరాన్ పరిస్థితికి అమెరికా నిర్వహించిన పాత్ర ఏమిటో స్పష్టంగానే తెలుస్తుంది. ప్రజాస్వామ్యాన్ని కాలరాసివేయటానికీ మతవాద రాజకీయవ్యవస్థ ఉక్కుచట్రంలో ఇరాన్ నలిగిపోవటానికీ అమెరికానే రంగాన్ని సిద్ధంచేసింది. స్వలాభం, పశ్చిమాసియా ఆధిపత్యం కోసం ఒకనాడు ఒక ఘోరచరిత్రను సృష్టించి ఇప్పుడో కొత్త చరిత్రకు ఇరానీయులకు అవకాశం ఇస్తున్నామంటూ ప్రకటించటం అమెరికాకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఎన్నో దేశాలు ప్రజాస్వామ్య సమాజాల కోసం, స్వతంత్ర నిర్ణయాల కోసం, వనరులపై సొంత అజమాయిషీ కోసం కొత్త చరిత్రను సృష్టించటానికి ప్రయత్నాలు చేసినచోటల్లా అమెరికానే వాటిని తుంచివేసింది. 1893లో హవాయి దీవులను స్వాధీనం చేసుకోవటంతో మొదలై 2003లో ఇరాక్‌పై దండయాత్రవరకూ అమెరికా పాల్పడిన చర్యలూ దారుణాల వివరాలన్నీ స్టీఫెన్ కింజర్ రాసిన 'ఒవర్‌త్రో' పుస్తకంలో విపులంగా ఉన్నాయి.

# మీరు పొడవుగా ఉంటారా అయితే మీకు క్యాన్సర్ ముప్పు పొంచిఉన్నట్లే!



పొట్టిగా ఉండేవారితో పోలిస్తే కాస్తంత పొడవు ఉంటే ఆ ఆత్మవిశ్వాసమే వేరుగా ఉంటుంది. అయితే పొడవు మన పాలిట శాపంగా మారుతుందని తాజా అధ్యయనం ఒకటి స్పష్టం చేసింది. ఎత్తు ఎక్కువ ఉన్నవారికి క్యాన్సర్ ముప్పు అధికమని 'యూకే మిలియన్ విమెన్ స్టడీ' తేల్చింది. తాము అధ్యయనం చేసిన 17 మంది పొడుగు వ్యక్తులలో 15 మంది క్యాన్సర్ బాధితులేనని తెలిపింది. పొట్టి వారితో పోలిస్తే పొడవుగా ఉన్న వారు త్వరగా క్యాన్సర్ బారినపడతారని అధ్యయనం పేర్కొన్నది. పొడుగు వ్యక్తులు పాంక్రియాస్, ఓవరీ, ప్రొస్టేట్, కిడ్నీ, స్కిన్ (మెలానోమా), బ్రెస్ట్ (మెనోపాజ్ ముందు, వెనక), పెద్దపేగు, యుటెరస్ (ఎండోమెట్రియం) వంటి క్యాన్సర్ల బారినపడే అవకాశం ఉన్నదని వరల్డ్ క్యాన్సర్ రిసెర్చ్ ఫండ్ తెలిపింది. పెరిగే ప్రతి 10 సెంటీమీటర్ల ఎత్తుకు క్యాన్సర్ వచ్చే ముప్పు 16 శాతం ఉంటుందని వివరించింది.

### ఎత్తుకు క్యాన్సర్‌కు సంబంధం ఏమిటి?

ఎత్తు ఎక్కువగా ఉన్న వారిలో కణాలు పెద్ద సంఖ్య లో ఉంటాయి. క్యాన్సర్ ముప్పుకు ఇది కూడా ఒక కారణం. పొడవు ఎక్కువగా ఉన్న వ్యక్తులలో ఎక్కువ కణాలతో పొడవాటి పెద్ద పేగు ఉంటుంది. ఇది పెద్ద పేగు క్యాన్సర్‌కు కారణం అవుతుంది. ఒక కణం విభజనకు గురై కొత్త కణం తయారైనప్పుడు ఏర్పడే జన్యువులు దెబ్బతినడం వల్ల కూడా క్యాన్సర్ అభివృద్ధి చెందుతుంది. ఇలా ఎక్కువ సార్లు జన్యువులు దెబ్బతింటే క్యాన్సర్ రిస్క్ కూడా ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. కొన్ని పరిశోధనల ప్రకారం పొడవాటి వ్యక్తులలో పెద్ద మొత్తంలో కణాలు క్యాన్సర్ అభివృద్ధికి కారకంగా మారతాయి. ఇన్సులిన్ లాంటి గ్రోత్ ఫ్యాక్టర్ 1 (ఐజీఎఫ్-1) హార్మోన్ వల్ల కూడా క్యాన్సర్ బారినపడే అవకాశం ఉన్నది. అయితే, ఐజీఎఫ్-1 స్థాయిలు సగటు కంటే ఎక్కువగా ఉంటే ప్రొస్టేట్, రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

# షేక్ హసీనాపై మరో ఐదు హత్య కేసులు నమోదు




బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. తాజాగా ఆమెపై మరో ఐదు హత్య కేసులు నమోదయ్యాయి. హసీనాతోపాటు మాజీ మంత్రులు, అనుచరులపై ఈ కేసులు నమోదైనట్లు స్థానిక మీడియా నివేదించింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా యువత ఆందోళనల నేపథ్యంలో దేశం విడిచి వెళ్లిన మాజీ ప్రధాని హసీనా.. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆ అల్లర్ల సమయంలో ఐదుగురిని చంపినందుకు పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా, ఆమె కేబినెట్‌లోని మాజీ మంత్రులపై ఈ హత్య కేసులు నమోదైనట్లు సదరు మీడియా వెల్లడించింది. దీంతో ఇప్పటి వరకూ హసీనాపై నమోదైన కేసుల సంఖ్య 89కి పెరిగింది. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారడంతో.. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనంతరం ప్రాణాలను దక్కించుకునేందుకు సోదరితో కలిసి దేశం వీడారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. హసీనా దేశం వీడిన తర్వాత రాజకీయ అస్థిర పరిస్థితుల మధ్య బంగ్లాదేశ్‌లో నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే.

# ఎన్నికల్లో వినేష్ ఫోగట్‌ను కాంగ్రెస్ బరిలోకి దించనుందా?




కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సోమవారం సమావేశమై హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలకు 34 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. బుధవారం నాటికి తుది జాబితాను విడుదల చేస్తామని హర్యానా ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపక్ బబారియా తెలిపారు. వినేష్ ఫోగట్ చుట్టూ ఉన్న ఊహాగానాలకు కూడా మంగళవారంతో తెరపడుతుందని ఆయన అన్నారు. "ఈ రోజు, హర్యానా కోసం కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ 49 పేర్లతో జాబితాను సమర్పించింది. వాటిలో 34 ఆమోదించబడ్డాయి. మరో 15 పెండింగ్‌లో ఉన్నాయి" అని బబారియా చెప్పారు. 22 మంది (సిట్టింగ్) ఎమ్మెల్యేల పేర్లు కూడా క్లియర్ చేశామని, రేపు (మంగళవారం) సమావేశం కొనసాగుతుందని, రేపు మరుసటి రోజు తుది జాబితాను ప్రకటిస్తారని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు. సమీక్షా కమిటీకి కొందరి పేర్లను పంపామని, కాంగ్రెస్ హర్యానా యూనిట్ చీఫ్, లెజిస్లేచర్ పార్టీ లీడర్‌తో కూడిన ప్యానెల్ మంగళవారం వారి పేర్లను పిలుస్తుందని బబారియా చెప్పారు. రెండుసార్లకు మించి ఎన్నికల్లో ఓడిపోని, సర్వేల్లో పేర్లు వచ్చిన నాయకుల గెలుపు ప్రాతిపదికన అభ్యర్థిత్వానికి కొలమానాలు ఆధారపడి ఉన్నాయని ఆయన అన్నారు. సోమవారం ఆమోదించిన జాబితాలో మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా పేరు కూడా ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మంగళవారం కూడా సమావేశం కొనసాగుతుందని, మిగిలిన 41 సీట్లపై చర్చ జరుగుతుందని బబారియా తెలిపారు. మొదటి జాబితాలో అందరి పేర్లను ప్రకటిస్తారా లేక కొన్నింటిని పెండింగ్‌లో ఉంచుతారా అనే ప్రశ్నకు బబారియా మాట్లాడుతూ.. అందరి పేర్లను కలిపి విడుదల చేస్తామని చెప్పారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 5కి ఎన్నికల సంఘం శనివారం వాయిదా వేసింది. శతాబ్దాల నాటి బిష్ణోయ్ కమ్యూనిటీ పండుగను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అక్టోబర్ 8న జరుగుతుందని ఎన్నికల సంఘం తెలిపింది.

# ఏపీ రైతులకు గుడ్ న్యూస్.. అకౌంట్లలోకి రూ.20,000..?



ఏపీ ప్రభుత్వం రైతులకి గుడ్ న్యూస్ చెప్పాలని రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ సంవత్సరం అన్నదాత సుఖీభవ స్కీం కింద 20,000 ఇవ్వాల్సి ఉంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఇస్తున్న రూ. 6000 తీసేస్తే ఇంకా రూ.14000 చెల్లించాల్సి ఉంటుంది. ఈ డబ్బులు ఎప్పుడు ఇస్తారు అని రైతులు ఎదురుచూస్తున్నారు. ఏపీలో ఖరీఫ్ సీజన్ మొదలై ఇప్పటికే ముగిసే టైం వచ్చేస్తోంది. ప్రభుత్వం ఇవ్వాలనుకున్న డబ్బుల్ని నిజానికి పెట్టుబడి సహాయం అంటే పంట వేయకముందే ఇవ్వాలి. తద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తారు. కానీ ప్రభుత్వం ఆ పని ఇంకా చేయలేదు. అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడడం వలన రైతులకు ఇంకా ఈ సహాయం అందలేదు. ఏపీ ప్రభుత్వం ఇప్పటిదాకా సూపర్ సిక్స్ లో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు. మరో 10 రోజులు అయితే ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయిపోతుంది. ఖజానాల్లో చూస్తే డబ్బులు లేవు. వరదలు వలన రైతులు వరద బాధితులకు సహాయం చేయడానికి చాలా డబ్బులు ఖర్చు అయిపోతుంది. అందుకని సూపర్ సిక్స్ పథకాల అమలు ఇంకా సవాలుగా మారనుంది. అధికారులు చెబుతున్న దాని ప్రకారం చూస్తే దసరా లేదా దీపావళి పండుగకు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించే అవకాశం కనబడుతోంది. ఈ సంవత్సరం రైతుల అకౌంట్లో 7,000 చొప్పున జమ చేసి మిగతా డబ్బును వచ్చే సంవత్సరం మార్చి 31 లోపు జమ చేస్తారని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడడం వలన రైతులకు ఇంకా ఈ సహాయం అందలేదు. ఏపీ ప్రభుత్వం ఇప్పటిదాకా సూపర్ సిక్స్ లో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు. మరో 10 రోజులు అయితే ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయిపోతుంది. ఇది జరిగితే ఖరీఫ్ రబీ తో సంబంధం లేకుండా డబ్బులు ఇచ్చినట్లు అవుతుంది. ఇది ఇలా ఉండగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలైనా ఇంకా రైతు భరోసా పథకాన్ని అమలు చేయలేదు. దానికి సంబంధించిన గైడ్లైన్స్ ని రూపొందించే పనిలో ఉన్నారు, ఏపీ ప్రభుత్వం కూడా ఇలా గైడ్లైన్స్ ని రూపొందించాలి అనుకుంటే నిధులు విడుదల ఇంకా ఆలస్యం అవుతుంది. మరి ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.

# కేసీఆర్ ముందుచూపు తప్పిన ముంపు ముప్పు లోతట్టు కాలనీల రూపురేఖలు మార్చిన ఎస్ఎన్‌డీపీ


**175 కాలనీల్లో వరద గండం తప్పించిన ఎస్ఎన్‌డీపీ**

**4 లక్షల కుటుంబాలకు ముంపు నుంచి శాశ్వత భరోసా**




విజన్ ఉండాలే కానీ ఎంతటి విపత్తునైనా సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు అక్షరాల నిరూపించింది. గడిచిన మూడు రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్ మినహా ఖమ్మం, ఇతర పట్టణాల్లో వరద ముంపునకు జనం విలవిలలాడుతున్నారు. నిద్రలేని కాలరాత్రులు గడుపుతున్నారు. కూడు, గూడు లేకుండా జనం అల్లాడిపోతున్నారంటే.. వరద ముంపు ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అయితే రెండు సెంటీమీటర్ల వర్షానికే అతలాకుతలమయ్యే హైదరాబాద్ మహానగరం..ప్రస్తుతం ఎంతటి వర్షపాతం నమోదైనా తట్టుకుంటున్నది. దీని కారణం ఎస్ఎన్‌డీపీ. ఈ ప్రాజెక్టు పూర్తయిన చోట వరద నీరు సాఫీగా నాలాల ద్వారా మూసీలోకి చేరుతున్నది. నాటి వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నేడు మహా ఉపశమనం లభించింది. ఒకప్పుడు భారీ వర్షాలు, వరదలు వచ్చిన ప్రతి సందర్భంలోనూ హైదరాబాద్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యేవి. జనజీవనం అస్తవ్యస్తమయ్యేది. 2020 అక్టోబర్ నాటి కుండపోత వర్షాల తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమాన్ని (ఎస్ఎన్‌డీపీ) చేపట్టి.. మహానగర వరద ముంపు కష్టాలను శాశ్వతంగా దూరం చేశారు. సరిగ్గా వందేండ్ల తర్వాత అక్టోబర్ 2020 సంవత్సరంలో కురిసిన కుండపోత వర్షాలతో (20 సెంటీమీటర్లు) గ్రేటర్ జనజీవనం అతలాకుతలమైంది. ఇండ్లు, కాలనీల్లో వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు బతుకుజీవుడా అంటూ జీవనం సాగించారు. దాదాపు 40వేల కుటుంబాలు అల్లాడిపోయాయి. ఈ నేపథ్యంలోనే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భవిష్యత్‌లోనూ కుండపోత వర్షాలు కురిసినా.. ప్రజలకు వరద నీటి ప్రభావం లేకుండా ఉండేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నది. అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అప్పటి పురపాలక శాఖ కేటీఆర్ సారథ్యంలో వ్యూహాత్మక నాలా అభివృద్ధి పథకానికి (ఎస్ఎన్‌డీపీ) శ్రీకారం చుట్టారు. ఎస్ఆర్‌డీపీ ఫేజ్-1 కింద రూ.985.45కోట్ల నిధులు మంజూరయ్యాయి. చెరువులు, కుంటలు, తూముల అభివృద్ధి తదితర పనులతో పాటు నాలాల విస్తరణ, ఆధునీకరణ, వర్షపు నీరు వెళ్లేందుకు మార్గాలు లేని చోట్ల కొత్త నిర్మాణాలు, కుచించుకుపోయిన చోట నాలా విస్తరణ, రహదారి కంటే ఎత్తున్న నాలాను సమతుల్యంగా చేయడం, వరద నీటి కాల్వల బలోపేతానికి చర్యలు చేపట్టారు. ఫలితంగా తొలి విడతగా చేపట్టిన ఎస్ఎన్‌డీపీలో భాగంగా 58 చోట్ల చేపట్టిన పనుల్లో 41 ప్రాంతాల్లో పూర్తయ్యాయి. 69.48 కిలోమీటర్ల పనుల్లో 42.48 కిలోమీటర్ల మేర పూర్తి కావడంతో 175 కాలనీలు లబ్ధి పొందాయి. 4 లక్షలకు పైగా కుటుంబాలు వరద ముంపు నుంచి శాశ్వతంగా భరోసా దక్కింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క చోటా నాలా పనులను పూర్తి చేయలేదు..పురోగతిలో ఉన్న వాటిని పట్టించుకోలేదు. నేటికీ 17 చోట్ల పనులు నత్తనడకన జరుగుతుండటంతో ఆ ప్రాంతాల్లో వరద కష్టాలు తప్పడం లేదు. రెండు రోజుల కిందట అల్లాపూర్, కూకట్‌పల్లిలో 20 ఇండ్లు నీట మునగడానికి నత్తనడకన సాగుతున్న నాలా పనులే నిదర్శమని అధికారులే పేర్కొనడం గమనార్హం.

# రాత్రి పడుకునే ముందు రెండు లవంగాలు తినండి, దీని తర్వాత ఏమి జరుగుతుందో మీరు నమ్మలేరు.



ఈ రోజు మనం మీ వంటగదిలో సులువుగా లభించే సహజసిద్ధమైన రెమెడీ గురించి చర్చిస్తాం - లవంగాలు. లవంగాల యొక్క అద్భుతమైన ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు, ఇది పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, ఈ వీడియోలో పురుషులకు, ముఖ్యంగా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్న పురుషులకు లవంగం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాము.

### పురుషులకు లవంగాల వల్ల కలిగే ప్రయోజనాలు

లవంగాలలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది, ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కానీ పురుషుల విషయానికి వస్తే, లవంగం ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది:

1. శీఘ్ర స్కలనం: చాలా మంది పురుషులు శీఘ్ర స?లనం సమస్యతో బాధపడుతున్నారు, అందులో వారు సంభోగించిన ఒక నిమిషంలోపే స్కలనం చేయబడతారు, ఇది వారి సంబంధంలో అసంతృప్తిని సృష్టిస్తుంది. లవంగాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్యను సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడుతుంది.

2. అంగస్తంభన: అంగస్తంభన సమస్యతో బాధపడే పురుషులకు కూడా లవంగం మేలు చేస్తుంది, ఇందులో వారి ప్రైవేట్ భాగాలలో ఎలాంటి టెన్షన్ ఉండదు. లవంగాలలో ఉండే క్రియాశీల పదార్థాలు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, పురుషులు ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన అంగస్తంభనలను సాధించడంలో సహాయపడతాయి.

3. స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరుస్తుంది: తక్కువ స్పెర్మ్ కౌంట్ లేదా తక్కువ స్పెర్మ్ కౌంట్ ఉన్న పురుషులకు లవంగం ఒక అద్భుత పరిష్కారంగా నిరూపించగలదు. లవంగం స్పెర్మ్ కౌంట్‌ను పెంచడంలో మరియు వారి కార్యకలాపాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది, తద్వారా పునరుత్పత్తి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

4. బ్లడ్ షుగర్ కంట్రోల్: యూజినాల్ అనే పదార్థం లవంగాలలో ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిక్ రోగులకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.

5. క్యాన్సర్ నిరోధక లక్షణాలు: లవంగాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

6. దంత ఆరోగ్యం: లవంగం పంటి నొప్పికి కూడా ప్రభావవంతంగా ఉంటుంది. నొప్పిగా ఉన్న దంతాల మధ్య ఒక లవంగాన్ని ఉంచడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

7. జీర్ణ ఆరోగ్యం: లవంగం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా మీరు తిన్న ఆహారం జీర్ణం అవుతుంది మరియు బాగా గ్రహించబడుతుంది.

8. నోటి దుర్వాసన: నోటి దుర్వాసన ఉన్నవారికి లవంగాలు నమలడం మేలు చేస్తుంది.

9. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయకారి: లవంగం రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది, మీ శరీరాన్ని ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని మరింత పెంచుతుంది.

### లవంగాలను ఎలా తీసుకోవాలి

ఈ ప్రయోజనాలను పొందడానికి, మీరు ప్రతిరోజూ రెండు నుండి మూడు లవంగాలను తినవచ్చు. మీరు దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో లేదా రాత్రి భోజనం తర్వాత పాలు లేదా నీటితో తీసుకోవచ్చు. లవంగాన్ని బాగా నమిలి మింగాలి. జాగ్రత్తజి లవంగాలు చాలా ప్రయోజనకరమైనవి అయినప్పటికీ, వాటిని అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో చికాకు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్యలను నివారించడానికి, సిఫార్సు చేసిన పరిమాణంలో మాత్రమే తినండి.

# 2030 నాటికి ఈ 7 నగరాలు హఠాత్తుగా కనుమరుగవుతాయి!

మీరు కొన్నేళ్లుగా నివసిస్తున్న ఇల్లు లేదా నగరం అకస్మాత్తుగా ఒక రోజు అదృశ్యమవుతుందని మీకు తెలిస్తే మీరు ఏమి చేస్తారు ? కచ్చితంగా టెన్షన్ ఉంటుంది. అయితే ఇది మేం చెప్పడం లేదు. ఐపీసీసీ నివేదిక ఇదే చెబుతోంది. 2030 నాటికి గ్రహం మీద గణనీయమైన మార్పులు సంభవిస్తాయని అంచనా. వాతావరణ మార్పులపై మన ప్రభుత్వాల నుండి ఖచ్చితమైన చర్యను మేము ఆశించవచ్చు, కానీ చర్య తీసుకోకపోతే, కొన్ని నగరాలు అప్పటికి కొద్దికాలంలోనే అదృశ్యమయ్యే అవకాశం ఉంది. %ఖాజజ% నివేదికను పరిశీలిస్తే, పెరుగుతున్న వాతావరణ మార్పులు మరియు గ్లోబల్ వార్మింగ్ కారణంగా, ప్రపంచంలోని అనేక నగరాలు 2030 నాటికి మునిగిపోయే అవకాశం ఉంది. దాని గురించి తెలుసుకుందాం.

**ఆమ్స్టర్‌డామ్, నెదర్లాండ్స్**

పెరుగుతున్న జలాలను సూచించే సముద్ర మట్టం అంచనాలతో, ఆనకట్టలు మరియు కట్టలతో సహా నెదర్లాండ్స్‌లో వరద రక్షణ వ్యవస్థలు చాలా ముఖ్యమైనవిగా మారతాయి. శీతోష్ణస్థితి మార్పు మునిగిపోయే సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. న్యూ ఓర్లీన్స్ నీటి పెరుగుదలకు వ్యతిరేకంగా రక్షిత లెవీ వ్యవస్థపై ఆధారపడుతుంది. ఈ రక్షణలు లేకుండా, నగరం సముద్ర మట్టం పెరుగుదలకు మరింత హాని కలిగిస్తుంది మరియు నష్టం విపత్తుగా ఉండవచ్చు.

**హో చి మిన్ సిటీ, వియత్నాం**

హో చి మిన్ సిటీ యొక్క తూర్పు జిల్లా చాలా ప్రమాదంలో ఉంది. మెకాంగ్ డెల్టాతో పాటు నగరానికి కూడా ప్రమాదం పెరుగుతోంది. ఇది 2030 నాటికి మునిగిపోకపోతే, అది వరదలకు మరింత హాని కలిగిస్తుంది.

**వెనిస్, ఇటలీ**

వెనిస్ సముద్ర మట్టాలు పెరగడం మరియు దాని స్వంత మునిగిపోవడం అనే ద్వంద్వ సవాలును ఎదుర్కొంటుంది, ఇది సంవత్సరానికి 2 మిల్లీమీటర్ల చొప్పున పెరుగుతోంది. తీవ్రమైన వరదలు ఇప్పటికే నగరాన్ని ప్రభావితం చేశాయి మరియు వాతావరణ మార్పు తరచుగా అధిక ఆటుపోట్లకు కారణమవుతుందని భావిస్తున్నారు.

**బ్యాంకాక్, థాయిలాండ్**

నివేదికల ప్రకారం, థాయ్ రాజధాని వేగంగా మునిగిపోతోంది, సంవత్సరానికి 2-3 సెం.మీ. 2030 నాటికి, సముత్ ప్రకాన్, తా ఖమ్ మరియు దాని ప్రధాన విమానాశ్రయం, సువర్ణభూమి ఇంటర్నేషనల్ యొక్క ముఖ్యమైన భాగాలు మునిగిపోవచ్చు.

**మాల్దీవులుజి**

ద్వీప దేశం సముద్ర మట్టాలు పెరగడం గురించి చాలా కాలంగా తెలుసు మరియు సమస్యను పరిష్కరించడానికి తేలియాడే నగరాన్ని నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్ట్‌తో సహా మాల్దీవుల రాజధాని కూడా అధిక ఆటుపోట్ల కారణంగా ప్రమాదంలో ఉంది.

**బస్రా, ఇరాక్**

షట్ అల్-అరబ్ నది వెంబడి ఉన్న ఇరాక్ యొక్క ప్రధాన నౌకాశ్రయ నగరమైన బస్రా, దాని సంక్లిష్టమైన కాలువలు, క్రీక్స్ మరియు చుట్టుపక్కల చిత్తడి నేలల కారణంగా సముద్ర మట్టాలు పెరిగే ప్రమాదం ఉంది. వెల్లుల్లి కూరగాయలా లేక మసాలా కాదా, మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన సరైన సమాధానం ఏమిటి? హరికేన్ పీడిత ప్రాంతంలో ఉన్న సవన్నా తీర కోత మరియు వరదల ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది. ఉత్తరాన సవన్నా నది మరియు దక్షిణాన ఒగీచీ నది రెండూ నదిని దాటి ప్రమాదాన్ని పెంచుతాయి.



**భారతదేశంలోని కోల్‌కతాలో**

కోల్‌కతా ప్రస్తుతం గందరగోళంలో ఉన్న భారతీయ నగరం. ఇక్కడి అభివృద్ధి వల్ల చుట్టుపక్కల సారవంతమైన భూమికి భారీ నష్టం వాటిల్లుతోంది. దాని నిజమైన ప్రభావం వాతావరణంపై ఉంటుంది. దీంతో పెద్ద ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రుతుపవనాలు నష్టం కలిగిస్తున్నాయి.

**నగోయా, జపాన్**

చిన్న దేశం జపాన్‌ది కూడా ఇదే పరిస్థితి. ఈ దేశంలో ప్రకృతి ఇప్పటికే తన ప్రమాదకరమైన రూపాన్ని చూపించింది. సముద్ర మట్టాలు పెరగడం జపాన్ తీరప్రాంత నగరాలకు, ముఖ్యంగా పారిశ్రామిక నౌకాశ్రయం నగోయాకు ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా మే మరియు అక్టోబర్‌లలో టైఫూన్‌ల సమయంలో వాతావరణం మరింత తీవ్రంగా ఉంటుంది.

# ఇంకా పూర్తికాని పరీక్షలు సీపీగెట్ సీట్ల కేటాయింపు ఆలస్యం!



పీజీ ఫస్టియర్ సీట్ల భర్తీకి నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్(సీపీగెట్) సీట్ల కేటాయింపు ఆలస్యంకానుంది. ఇటు వర్షాలతోపాటు, ఇంకా పీజీ ఫస్టియర్‌లోని విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు పూర్తికాకపోవడంతో ఇప్పట్లో ఫస్టియర్ విద్యార్థులకు సీట్లు కేటాయించలేని పరిస్థితి నెలకొన్నది. సీపీగెట్ మొదటి విడత కౌన్సెలింగ్ కొనసాగుతున్నది. షెడ్యూల్ ప్రకారం 4న సీట్లను కేటాయించాల్సి ఉంది. అయితే ఇది అనుమానంగానే కనిపిస్తున్నది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఓ నాలుగైదు రోజులు ఆగి సీట్లను కేటాయించాలని అధికారులు భావిస్తున్నారు. 278 పీజీ కాలేజీల్లో 44వేలకు పైగా సీట్లుండగా, ఈడబ్ల్యూఎస్ సీట్లను కలుపుకుంటే వీటి సంఖ్య 50వేలకు చేరుతుంది. ఈ ఏడాది 73వేల మంది దరఖాస్తు చేసుకోగా, 61వేల మంది (94,.57శాతం) క్వాలిఫై అయ్యారు. కొంత కాలంగా పీజీ కోర్సుల్లో సీట్లు నిండటంలేదు. ఏటా 45శాతం సీట్లు మాత్రమే నిండుతున్నాయి. ఈ ఏడాది క్లినికల్ న్యూట్రిషన్, న్యూట్రిషన్ వంటి కోర్సుల్లో సీట్లు పెంచుకునేందుకు పలు కాలేజీలు ముందుకొచ్చాయి. దీంతో ఆయా కోర్సుల్లో స్వల్పంగా సీట్లు పెంచుకున్నట్టు అధికారులు తెలిపారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల సీట్ల భర్తీకి నిర్వహించే పీజీఈసెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌పై వర్షాల ఎఫెక్ట్ పడింది. రాష్ట్రంలో వర్షాలు, వరదల నేపథ్యంలో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో విద్యుత్తు, ఇంటర్‌నెట్ సరఫరాలో అంతరాయం తలెత్తిన నేపథ్యంలో మొదటి విడత షెడ్యూల్‌ను అధికారులు సవరించారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ గడువు ముగియగా, మంగళవారం వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడతారు. 4,5 తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదుకు, 6న సవరణకు అవకాశామిచ్చారు. 9న సీట్లు కేటాయిస్తారు. 10 నుంచి 13 వరకు కాలేజీల్లో రిపోర్ట్‌చేయాల్సి ఉంటుంది. 10 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయి. కొన్ని ఎం ఫార్మసీ సీట్లకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంతవరకు అనుమతివ్వలేదు.

# అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శం ఎక్స్‌లో మేధావుల మధ్య చర్చ



అభివృద్ధి అంశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనుసరించిన విధానాలు, పరిపాలన విధానాలు ఆదర్శనీయమని, అవే తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపాయని సోషల్‌మీడియాలో ఆర్థికవేత్తలు, మేధావుల మధ్య ఆసక్తికర చర్చ కొనసాగుతున్నది. ఎక్స్ వేదికగా ముత్తుకృష్ణన్ అనే ఆర్థికవేత్త '2014 నుంచి 2023 వరకు తెలంగాణ సాధించిన అభివృద్ధిని భారతదేశంలోని మరే రాష్ట్రం సాధించలేదు. ఇది నా స్వంత పరిశోధనల నుంచి తెలుసుకున్నది. కేసీఆర్ గత దశాబ్ద కాలంగా తెలంగాణకు ఆర్థికంగా, సామాజికంగా అద్భుతమైన అభివృద్ధిని చేశారని నా పరిశోధనతో నేను నిర్ధారించాను. అయినప్పటికీ తెలంగాణ ప్రజలు ఎందుకు అలా తిరస్కరించారో నాకు తెలియడం లేదు' అని అభిప్రాయం వ్యక్తం చేశారు. దానిపై మరో ఆర్థిక, సామాజికవేత్త అర్వింద్ వారియర్ స్పందిస్తూ 'నేను 2021లో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల అభివృద్ధి నమూనాను పరిశోధించడం ప్రారంభించాను. 2014 నుంచి 2023 వరకు తెలంగాణ ప్రభుత్వం సాధించిన భారీ విజయాలను చూసి ఆశ్చర్యపోయా' అని వెల్లడించారు. వారిద్దరే కాదు ఆ పోస్టుపై అనేక మంది మేధావులు తెలంగాణ అభివృద్ధిపై పోస్టులు పెడుతూ తమ పరిశోధనలు, అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com